

## దైవచింతనతో ఏకాగ్రత పెంచుకోవచ్చు : ఏనుగు శ్రీకాంత్ రెడ్డి

జన్నారం,జూన్ 22(వుదయం విలేఖరి) విద్యార్థి దశ నుండే దైవచింతనతో పాటు చదువుపై ఏకాగ్రత ఉండాలని స్లేట్ గ్రూప్ ఆఫ్ పాఠశాలల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి అన్నారు.జన్నారం మండలంలోని స్లేట్ స్కూల్ ఆవరణ ఆదివారం ఆధ్యాత్మిక వైభవంతో నిండిపోయింది.విద్యార్థుల శ్రేయస్సు,సమాజ సంక్షేమం, ప్రజల ఆయురారోగ్యాలతో ఉండాలని,వర్షాలు బాగా కురవాలని కోరుతూ స్లేట్ ఎక్సెలెన్స్ పాఠశాలలో మహా చండీ హోమం నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఉదయం 11 గంటలకు హోమం ప్రారంభమై ప్రత్యేక పూజలు,పూర్ణాహుతి తో యజ్ఞం నిర్వహించారు. దీంతో పాఠశాల పరిసరాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.అమ్మవారి అనుగ్రహంతో విద్యార్థుల్లో జ్ఞానం, ఏకాగ్రత, నైతిక విలువలు పెంపొందాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి రైతులు, దేశం సుభిక్షంగా ఉండాలని సంకల్పించి ఈ హోమం నిర్వహించినట్లు ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. అనంతరం మహా అన్న ప్రసాదం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, ఫౌండర్ ఏనుగు సుభాష్ రెడ్డి డైరెక్టర్ రజిత రెడ్డి, పాఠశాల సిబ్బంది,భక్తులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు విచ్చేసారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక



కాగజ్ నగర్ ( వుదయం ప్రతినిధి )
కాగజ్ నగర్ పట్టణం లోని ఎమ్మెల్సీ నివాసంలో సిర్పూర్ మండలం భూపాలపట్నం ఉప సర్పంచ్ కోట శ్రీనివాస్, మరియు వార్డు సభ్యులు బుర్రా నీలక్క,మాడవి నవీన్,నాయకులు కోట బాపురావు, నికడి తిరుపతి,అశోక్, కోట రాందాస్,మెట్పల్లి గంగారం,మరి కొంత మంది నాయకులకుఎమ్మెల్సీ దండే విఠల్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాలలో యోగా వేడుకలు...





కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి) అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాలలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు దీనికి ప్రముఖ యోగా మాస్టర్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్ వివిధ రకాల యోగాసనాలు వాటి ఉపయోగాలు వివరిస్తూ ధ్యానం కూడా చేయించడం జరిగింది యోగా వల్ల మానసిక ప్రశాంతత ఆరోగ్యం రెండూ కూడా లభిస్తాయని తప్పనిసరి జీవితంలో యోగా ఒక భాగం చేసుకోవాలని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రబంధ కారిణి కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్ ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్ విశ్రాంత అధ్యాపకులు జుంబర్తి శంకరయ్య యోగా ఆచార్యులు లింగారెడ్డి మహిళా వ్యాయామ ఉపాధ్యాయురాలు సుమతి ఆచార్య బృందం పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# జూన్ 23 న "రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్"

- ప్రైవేట్,కార్పొరేట్ విద్యా మాఫియాకు బ్రాండ్ అంబాసిడర్ లా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి...
- రేషనలైజేషన్ పేరుతో 23000 ప్రభుత్వ స్కూళ్ల మూసివేతకు కుట్ర...
- ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల విచ్చలవిడి ఫీజుల దోపిడీకి ప్రభుత్వం రెడ్ కార్పెట్...
- అటకెక్కిన విద్యాహక్కు చట్టం...
- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కరువు...
- ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులకు ఇంకా అందని స్కూల్ యూనిఫామ్స్...




నిర్మల్ జిల్లా 21 జూన్ 2026 (వుదయం ప్రతినిధి )తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల విద్య నిర్వీర్యం అవుతున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖ మంత్రిగా ఉండి ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలకు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నాడని, ప్రభుత్వ పాఠశాలల ఎత్తివేతకు కుట్ర చేస్తూ... ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల ఆర్థిక దోపిడీకి కొమ్ముకాస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎబీవీపీ ఆధ్వర్యంలో జూన్ 23న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్. ఈ సందర్భంగా ఇందూర్ విభాగ్ కన్వీనర్ కైరి శశీధర్ మాట్లాడుతూ.." రేవంత్ రెడ్డి పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలని కుట్ర చేస్తున్నాడని, అందుకే రేషనలైజేషన్ పేరుతో 23000 ల పాఠశాలలను మూసేందుకు కంకణం కట్టుకున్నాడని,ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఏజెంట్ లా వ్యవహరిస్తున్నాడని, విచ్చలవిడిగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం రెడ్ కార్పెట్ పరిచిందని ఎద్దేవా చేశారు.వెంటనే ప్రభుత్వం ఫీజుల దోపిడీని అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు,కార్పొరేట్ స్కూళ్లలో పేద విద్యార్థులకు ఉచితంగా 25% సీట్లను అందించే విద్యాహక్కు చట్టాన్ని ప్రభుత్వం అటకెక్కించిందన్నారు. రాష్ట్రంలో పాఠశాలలు పర్యవేక్షణ లేకుండా నడుస్తున్నాయని కావున ఖాళీగా ఉన్న ఎంఈఓ,డిఈఓ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక పర్మిషన్ పేరు మీద పలు బ్రాంచు లు నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి ఆర్థిక దోపిడీకి పాల్పడుతు సరస్వతి నిలయాలు లాంటి పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,అదేవిధంగా గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించాలని, ఫుడ్ పాయిజన్ కి తావులేకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని,చీజూ 2020ని,విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పాఠశాలలు రీ ఓపెన్ అయిన ఇంతవరకు విద్యార్థులకు స్కూలు యూనిఫామ్స్ ఇవ్వకపోవడం రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా వ్యవస్థ పై చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో "బ్రేక్ ఫాస్ట్ స్కీమ్" ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విద్యా వ్యవస్థను గాడి పెట్టాలని,ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల ఆర్థిక దోపిడిని నియంత్రించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. విద్యార్థి వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 23న ఏబీవీపీ పాఠశాలల బందుకు పిలుపునిచ్చింది. కావున విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఈ బంద్ కు సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అక్షయ్,దుర్గ దాస్,నితీష్,సమీర్ హరి,వంశీ,సాయి,అభి, అక్షయ్, జశ్వంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగా ఆరోగ్యకరమైన జీవన విధానానికి పునాది

### అదనపు కలెక్టర్ ఎన్.వి. గిరి




కామారెడ్డి, జూన్ 21 (వుదయం ప్రతినిధి):యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వి. గిరి అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం కామారెడ్డి ఖేలో ఇండియా కేంద్రంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వారసత్వమని, ఇది శరీరం, మనస్సు, ఆత్మల మధ్య సమతుల్యతను నెలకొల్పుతుందని తెలిపారు. నేటి వేగవంతమైన జీవన విధానంలో ఒత్తిడిని అధిగమించేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు, యువత, క్రీడాకారులు, ఆయుష్ శాఖ సిబ్బందితో కలిసి యోగాసనాలు నిర్వహించారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు, యువత, క్రీడాకారులు, ఆయుష్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

డా. వెంకటేశ్వర్లు (ఆయుష్ నోడల్ అధికారి, అదనపు డీఎంహెచ్ఓ), జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాజాగౌడ్, జిల్లా యువజన సేవల సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి వివిధ యోగాసనాలను ప్రదర్శించారు. జిల్లా ప్రజలు యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని అదనపు కలెక్టర్ ఎన్.వి. గిరి కోరారు.

## పర్వతగిరిలో ఘోర రోడ్డు ప్రమాదం: రెండు బైకులు ఢీకొని మైనర్ విద్యార్థి మృతి

### మరో ముగ్గురి పరిస్థితి అత్యంత విషమం...

### పర్వతగిరి మోడల్ స్కూల్ సమీపంలో విషాదం..



పర్వతగిరి, జూన్ 21 ( వుదయం ప్రతినిధి ) :వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో ఆదివారం ఘోర రహదారి ప్రమాదం జరిగింది. మోడల్ స్కూల్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఒకదానినొకటి బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో 16 ఏళ్ల మైనర్ విద్యార్థి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడి మృత్యువుతో పోరాడుతున్నారు. క్షతగాత్రులు తూరుకల సోమారం గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు.స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమారం గ్రామానికి చెందిన బాధితులు ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తుండగా పర్వతగిరి మోడల్ స్కూల్ వద్దకు రాగానే ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు అత్యంత వేగంగా ఢీకొన్నాయి. ప్రమాద తీవ్రతకు వాహనాలు పూర్తిగా ధ్వంసమవగా,వాటిపై ఉన్నవారు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయారు.తలకు బలమైన గాయాలు కావడంతో పర్వతగిరి మండల కేంద్రానికి చెందినకి బుద్ధ చరణ్ (16) అనే విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు.ముగ్గురికి తీవ్ర గాయాలు.. పరిస్థితి విషమంఈ ప్రమాదంలో సోమారం గ్రామానికి చెందిన ఎల్లగౌడ్,ఎండి. తయ్యబ్ లతో పాటు మృతి చెందిన బుద్ధ చరణ్ స్నేహితుడైన మరో యువకుడికి తీవ్ర శారీరక గాయాలై, భారీగా రక్తస్రావమైంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి అత్యంత విషమంగా



ఉన్నట్లు సమాచారం. మండల కేంద్రములో విషాద ఛాయలు సమాచారం అందుకున్న పర్వతగిరి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. బుద్ధ చరణ్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఒకే గ్రామానికి చెందిన వారు ప్రమాదానికి గురికావడం,మైనర్ విద్యార్థి మృతి చెందడంతో మండల కేంద్రంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

## యోగ సాధనతో శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది...

### జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్

### జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణ...




జగిత్యాల జూన్ 21 (వుదయం ప్రతినిధి) అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ఆవరణలో ఆదివారం ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ పాల్గొని పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి యోగా ఆసనాలు చేశారు ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమని ప్రతి ఒక్కరి జీవితంలో యోగా ఒక భాగం కావాలని సూచించారు నిత్య జీవితంలో యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వం మానసిక ప్రశాంతత ఏకాగ్రత పెంపొందడంతో పాటు ఒత్తిడి తగ్గి ఆరోగ్యవంతమైన జీవన విధానం అలవడుతుందని తెలిపారు ప్రస్తుతం వేగవంతమైన జీవనశైలిలో ఉద్యోగ బాధ్యతలు వ్యక్తిగత ఒత్తిళ్ల మధ్య ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు ముఖ్యంగా పోలీసు శాఖలో విధులు నిర్వహించే సిబ్బంది శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండేందుకు యోగా అత్యంత అవసరమన్నారు ప్రతి ఒక్కరూ రోజూ కనీసం 30 నిమిషాల పాటు యోగా సాధన చేయాలని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు అనంతరం యోగా శిక్షకుల ఆధ్వర్యంలో సూర్యనమస్కారాలు ప్రాణాయామం వివిధ యోగా ఆసనాలు నిర్వహించారుఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు సిబ్బంది యోగా ద్వారా శారీరక ఉల్లాసం మానసిక ప్రశాంతత పొందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి ఇన్స్పెక్టర్లు ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు



## జిల్లాలో ముమ్మరంగా ఓవర్ లోడ్ వాహనాల తనిఖీలు

### మూడు వాహనాలు సీజ్

కామారెడ్డి, జూన్ 21 (వుదయం ప్రతినిధి):రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఉప రవాణా శాఖ కమిషనర్ దుర్గ ప్రమీల మార్గదర్శకాల ప్రకారం కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఓవర్‌లోడ్‌తో తిరుగుతున్న వాహనాలపై రవాణా శాఖ ముమ్మర తనిఖీలు చేపట్టింది.ఈ తనిఖీలలో భాగంగా కామారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారి టి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ, నిబంధనలను ఉల్లంఘించి పరిమితికి మించి లోడ్‌తో వెళ్తున్న మూడు భారీ వాహనాలను సీజ్ చేసినట్లు వెల్లడించారు. క్వారీ నిర్వాహకులు, భారీ వాహనాల యజమానులు ఎవరూ కూడా వాహనాలలో ఓవర్‌లోడ్ రవాణా చేయకూడదని ఆయన హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమాల్లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రఫీ, కృష్ణతేజ, రవాణా శాఖ కానిస్టేబుళ్లు, హోంగార్డులు పాల్గొన్నారు.

## యోగ సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది

### జిల్లా అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి




కామారెడ్డి, జూన్ 21 (వుదయం ప్రతినిధి):
జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి పాల్గొని యోగా సాధన చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప జీవన విధానమని పేర్కొన్నారు. ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని, ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని తెలిపారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్న ఆయన, ముఖ్యంగా పోలీసు సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు యోగా ఎంతో అవసరమని అన్నారు.
సమాజంలో ప్రతి ఒక్కరూ యోగాను అలవాటు చేసుకుంటే క్రమశిక్షణ, ఆత్మనిగ్రహం, మానసిక సమతుల్యత పెరిగి నేరాల శాతం కూడా తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం 30 నిమిషాలు యోగా సాధనకు కేటాయించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రామన్, ఆర్ఐ నవీన్, ఆర్ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## బెజ్జూర్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



బెజ్జూర్ (వుదయం ప్రతినిధి )
బెజ్జూర్ మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయ ప్రాంగణంలో యోగా శిక్షకులు జనగామ లక్ష్మణ్, బొజ్జ కళావతి అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా నిర్వహించారు. యోగా చేయడంతో కలిగే ప్రయోజనాల గురించి వివరించారు.

## ఓపెన్ జిమ్ లకు నిధులు మంజూరు చేయండి...

### మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతి పత్రం అందజేసిన జిందం లక్ష్మి నారాయణ



కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 32వ వార్డు కళాశాల గ్రౌండ్ లో గల ఓపెన్ జీమ్ మరమ్మత్తుల కోసం 1 లక్ష రూపాయల నిధులు మంజూరు చేయాలనీ కోరుతూ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుపతి వసంత గంగాధర్ లకు వినతి పత్రాన్ని అందజేసిన 32వ వార్డు మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మి నారాయణ 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి యంఏ నయీమ్ అలాగే పట్టణంలో గల ఓపెన్ జిమ్ ల మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయాలనీ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుపతి వసంత గంగాధర్ జిందం లక్ష్మినారాయణ కోరారు అనంతరం జిందం లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఓపెన్ జిమ్ ల వలన పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు

## జిల్లా ఎండోమెంట్ (ధార్మిక) సెల్ కన్వీనర్ గా మాడవేణి నరేష్ నియామకం...



కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ఎండోమెంట్ (ధార్మిక) సెల్ కన్వీనర్ గా మాడవేణి నరేష్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని ఆదివారం కోరుట్ల పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ వై అనూప్ రావు నివాసంలో నియామక పత్రాన్ని అందజేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై అనూప్ రావు పట్టణ బిజెపి అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో గో రక్షకుడుగా దేవాలయాల సంరక్షకుడిగా ధర్మం కోసం హిందూ ఐక్యత కోసం ఎంతో కృషి చేస్తూ గోవుల విషయంలో తనపై ఎన్ని కేసులు పెట్టినా భయపడకుండా తాను నమ్ముకున్న ధర్మం కోసం పనిచేస్తున్న మాడవేణి నరేష్ ని ఆదివారం జగిత్యాల జిల్లా ఎండోమెంట్ (ధార్మిక) సెల్ కన్వీనర్ గా నియమించడం హర్షించదగ్గ విషయమని తెలియజేశారు అనంతరం మాడవెని నరేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై అనూప్ రావు నాకు ఎండోమెంట్స్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ బోగ రవి పట్టణ బిజెపి అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ లకు అలాగే తన వెన్నంటి ఉన్న బిజెపి కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు తనకు అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ మరింత ఉత్సాహంతో పనిచేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఎర్ర రాజేందర్ చెట్లపల్లి సాగర్ మేకల గణేష్ గందె నవీన్ సిడిఆర్ నాయకులు పోతుగంటి శ్రీనివాస్ ఎల్లాల నారాయణరెడ్డి ఎంఎస్ అక్మల్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ నేమూరి విజయ్ గడ్డం రాజశేఖర్ ఖర్చు రమేష్ బాల్క ప్రేమ్ సాగర్ తైదాల ప్రశాంత్ శంకు రమేష్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా ముగిసిన క్రికెట్ టోర్నీ...

### క్రీడాకారులకు కప్ లు నగదు బహుమతులను అందజేసిన సర్పంచ్ సరికెళ్ళ లతిక నరేష్







కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామ సర్పంచ్ సరికెళ్ళ లతిక నరేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన మోహన్ రావు పేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది టోర్నమెంట్ లో అద్భుత ప్రతిభ కనబరిచిన బీనవేణి రాజు టీమ్ విజేతగా నిలిచి 3 వేల రూపాయల నగదు బహుమతితో పాటు విజేత కప్ ను అందుకున్నారు జవుడం మల్లేష్ టీమ్ రన్నరప్‌గా నిలిచి 2 వేల రూపాయల.నగదు బహుమతితో పాటు రన్నరప్ కప్ ను అందుకున్నారు అలాగే మ్యాన్ అఫ్ ది మ్యాచ్ గుండవేణి మహేష్ అలాగే.టోర్నమెంట్‌లో పాల్గొన్న ఆటగాళ్లను ప్రోత్సహిస్తూ వారికి షీల్డ్‌లు (షీల్డ్ కప్పులు) అందజేశారు అనంతరం సర్పంచ్ సరికెళ్ళ లతిక నరేష్ మాట్లాడుతూ ఆటల్లో గెలుపు ఓటములు సహజం క్రీడాస్ఫూర్తితో ఆడటమే నిజమైన విజయం అని యువత క్రీడల ద్వారా ఆరోగ్యంగా ఉండి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేసిన యువకులు క్రీడాకారులకు గ్రామ ప్రజలందరికీ సర్పంచ్ సరికెళ్ళ లతిక నరేష్ లు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు





## ముఖ్యమంత్రి సహాయ నిధి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ...

### ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల జూన్ 21 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణం అర్బన్ రూరల్ మండలానికి చెందిన 74 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 19 లక్షల 40 వేల రూపాయల విలువైన చెక్కులను 48 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన 48 లక్షల రూపాయలు విలువగల చెక్కులను పంపిణీ చేసి.చీర కానుకగా అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అంతకుముందు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి రెండు సమానంగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని కళ్యాణ లక్ష్మీ పథకం అమలుతో పెళ్లి చేసిన పేదింటి తల్లులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులో ఉందని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు 60 కోట్ల రూపాయల నిధులు మంజూరుతో జగిత్యాల మెడికల్ కళాశాల పనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్రంలో ఎక్కడాలేని విదంగా 14 పల్లె దవాఖాన లు జగిత్యాల నియోజకవర్గానికి తీసుకురావడం జరిగిందని కరీంనగర్ కు దీటుగా 235 కోట్ల రూపాయలతో దవాఖాన నిర్మిస్తున్నామని గెలిపించిన ప్రజలకు అభివృద్ధితో వారి రుణం తీర్చుకుంటానన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగాజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ జిల్లా మండల సర్పంచుల ఫోరం బొలిశెట్టి గంగారెడ్డి కట్ట రాజేందర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ దామోదర్ రావు నాయకులు గట్టు సతీష్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం చాంద్ పాషా మైనార్టీ జిల్లా అధ్యక్షులు మన్సూర్ బాలే శంకర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్ గంగాధర్ కౌన్సిలర్ లు సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఓపెన్ జిమ్ లకు నిధులు మంజూరు చేయండి...

### మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతి పత్రం అందజేసిన జిందం లక్ష్మి నారాయణ







కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 32వ వార్డు కళాశాల గ్రౌండ్ లో గల ఓపెన్ జిమ్ మరమ్మత్తుల కోసం 1 లక్ష రూపాయల నిధులు మంజూరు చేయాలనీ కోరుతూ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుపతి వసంత గంగాధర్ లకు వినతి పత్రాన్ని అందజేసిన 32వ వార్డు మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మి నారాయణ 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి యంఏ నయీమ్ అలాగే పట్టణంలో గల ఓపెన్ జిమ్ ల మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయాలనీ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుపతి వసంత గంగాధర్ జిందం లక్ష్మినారాయణ కోరారు అనంతరం జిందం లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఓపెన్ జిమ్ ల వలన పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు

# కథలాపూర్ మండల బిజెపి ఆధ్వర్యంలో యోగ డే వేడుకలు...







- ♦ భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి
- ♦ భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరరావు
- ♦ భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్ రెడ్డి

కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు ఈసందర్భంగా బీజేపీ నాయకులు సూర్య నమస్కారాలు యోగాసనాలు ప్రాణాయామం చేశారు అనంతరం నాయకులు మాట్లాడుతూ దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలని కోరారు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏటా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు యోగా ద్వారా శారీరక మానసిక దృఢత్వం తో పాటు ఉల్లాసం ఉత్సాహాలు కలుగుతాయన్నారు ప్రపంచానికి యోగాను అందించింది భారతీయ సంస్కృతి అని అన్నారు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో యోగా ప్రపంచవ్యాప్త ఉద్యమంగా మారిందన్నారు 2014లో ఐక్య రాజ్య సమితి వేదికపై భారత ప్రధాని నరేంద్ర మోదీ యోగా దినోత్సవాన్ని ప్రకటించాలని ప్రతి పాదిస్తే కేవలం 90 రోజుల్లోనే 177 దేశాలు ఈ ప్రతిపాదనకు మద్దతు ఇవ్వడం ప్రపంచ చరిత్రలో ఒక విశేషమన్నారు ఫలితంగా ఐక్య రాజ్య సమితి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందన్నారు నేడు 190 కి పైగా దేశాల్లో వందల కోట్ల మంది యోగా చేస్తున్నారన్నారు అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు జపాన్ నుంచి బ్రెజిల్ వరకు యోగా ఆరోగ్యానికి మార్గదర్శిగా మారిందన్నారు ఒక భూమి ఒక ఆరోగ్యం కోసం యోగా వంటి సందేశాల ద్వారా మోదీ యోగాను ప్రపంచ శ్రేయస్సుతో అనుసంధానం చేశారని ఇది దేశానికి గర్వకారణమన్నారు

ఆరోగ్యానికి యోగా ఒక అద్భుతమైన మార్గమని అందరం ప్రతిరోజూ యోగా చేయాలని ఆరోగ్యంగా భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటుదామని తెలిపారు ప్రతి కుటుంబ దిన చర్యల్లో యోగా ఒక భాగం కావాలన్నారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి నాయకులు కథలాపూర్ మహేష్ గాందారి శ్రీనివాస్ సర్పంచులు చిందం సుధాకర్ మల్యాల రమేష్ ఒడ్డెటి సునీల్ కాసోజీ ప్రతాప్ గడ్డం జీవన్ రెడ్డి జిల్లాసత్యం గుండేటి రాజేష్ వీరమళ్ళ శ్రీనివాస్ ముస్కరి కిషోర్ మల్లేష్ బూమయ్య సంతారం సురేష్ వీరేందర్ లింగం భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలు...

### కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించిన కాంగ్రెస్ నేతలు... ముఖ్యఅతిథిగా మునిసిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్





కోరుట్ల జూన్ 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలను నిర్వహించారు జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు విచ్చేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు అలాగే నివేదిత ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు మాట్లాడుతూ జువ్వాడి కృష్ణారావు ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మునుముందు ఉన్నత పదవులను అధిరోహించాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం కౌన్సిలర్ చిట్యాల లక్ష్మీనారాయణ రియాజ్ మున్సిపల్ స్టాండింగ్ కమిటీ సభ్యులు కస్తూరి రమేష్ నాయకులు నేమూరి భూమయ్య చిట్మెల్లి రంజిత్ గుప్తా నజ్జు కిరణ్ సంఘ లింగం శ్రీరాముల అమరేందర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు ఘన నివాళులు



నిజాంపేట్, జూన్ 21,(వుదయం ప్రతినిధి ), నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకుడు నిజాంపేట్ సర్కిల్ 31 డివిజన్ అధ్యక్షులు తోట బిక్షపతి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సృష్టికర్త తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ఎన్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి రాజీవ్ గృహకల్ప కాలనీలో జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు జలగం చంద్రయ్య, సాంబ శివరెడ్డి మధు, వి శ్రీనివాస్, ఇమామి, సుకన్య, సరస్వతి, చందు, ఎండి సాకీర్, ఖలీల్ బాయ్, నర్సింగ్, స్వర్ణ కుమారి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 30లోగా ఖ్జ చేయించుకోండి: లేకుంటే సబ్సిడీ రద్దు

### జిల్లా అదనపు కలెక్టర్ పి. అమరేందర్



నాగర్ కర్నూల్, జూన్ 21 (వుదయం ప్రతినిధి): జిల్లాలోని ప్రతి ఎల్‌పీజీ వినియోగదారుడు ఈ నెల 30లోగా బయోమెట్రిక్ ఆధార్ అథెంటికేషన్ వ-ఖ్జ తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (సి.ఎస్) పి. అమరేందర్ స్పష్టం చేశారు. లేఖ నం. జూ5/31/2026 ద్వారా జిల్లా పౌర సంబంధాల అధికారికి ఆయన ఈ మేరకు ఆదివారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు.

భారత ప్రభుత్వ పెట్రోలియం ఒ సహజ వాయువు మంత్రిత్వ శాఖ, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ గడువు నిర్ణయించినట్లు తెలిపారు. జూన్ 30లోగా ఖ్జ పూర్తి చేయని వినియోగదారులకు ఐదీూ-్రూూనాూూ, ్రావీఖ్, దీపం, మహాలక్ష్మి పథకాల కింద వచ్చే సబ్సిడీ పూర్తిగా ్ఘుజూంవ అవుతుందని, ఆ తర్వాత రీఫిల్ చేసుకున్నా సబ్సిడీ వర్తించదని హెచ్చరించారు.

కావున ఇప్పటివరకు ఒక్కసారి కూడా దీూాూ/వ-ఖ్జ చేయని వినియోగదారులందరూ వెంటనే తమ సమీప గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి ఆధార్ కార్డుతో బయోమెట్రిక్ ఖ్జ చేయించుకోవాలని సూచించారు. వినియోగదారుల సౌకర్యార్థం డిస్ట్రిబ్యూటర్ కార్యాలయాలతో పాటు గ్రామ/వార్డు సచివాలయాలు, రేషన్ షాపులు, పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని డిస్ట్రిబ్యూటర్లను ఆదేశించారు. దీపం, ్రావీఖ్ లబ్ధిదారులు ప్రాధాన్యతగా ఖ్జ పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు.

్రామీూ, వాట్సాప్, ఫోన్ కాల్స్, బహిరంగ ప్రకటనలు, ఇంటింటి ప్రచారం ద్వారా ప్రతి వినియోగదారుడికి సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అయితే, ఖ్జ పెండింగ్‌లో ఉందనే కారణంతో ఎల్‌పీజీ సిలిండర్ సరఫరా నిలిపివేయకూడదని స్పష్టం చేశారు. అసలు కనెక్షన్‌దారు మరణించిన కేసుల్లో అర్హులైన వారసులకు కనెక్షన్ బదిలీ చేసి, వారు ఖ్జ పూర్తి చేసుకునేలా చూడాలని, చేపట్టిన చర్యలపై కంప్లయన్స్ రిపోర్ట్ సమర్పించాలని తెలిపారు.